క్లుప్తంగా

జడ్జిని కలిసిన ఏజీపీ



అలంపూర్: పట్టణంలోని కోర్టులో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కమలాపురం కవితను ఏజీపీ నరసింహ మంగళవారం కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జికి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

జూరాల కాల్వలో బైక్ లభ్యం



మానవపాడు: మండల కేంద్రంలోని జూరాల ప్రధాన కాల్వలో కొద్ది రోజులు క్రితం బైక్ పడింది. కాల్వలో నీటి ప్రవాహం తగ్గడంతో బైక్ కనపడింది. దీనిపై పలువురు చర్చించు కుంటున్నారు. పోలీసులకు సమాచారం అందించడంతో కాల్వలో నుంచి బైక్‌ను బయటికి తీయించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాము తెలిపారు.

వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి



గద్వాల అర్బన్: వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని విద్యుత్ శాఖ ఏఈ భాస్కర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని కార్యాలయంలో టీఎస్ఈఈయూ 327యూనియన్ నాయకులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులు కష్టపడి పని చేస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. డివిజినల్ ఇంజినీర్ తిరుపతి రావు, ఎస్ఏఓ శ్రీనివాసులు, ఏఏఓ మధుసూదన్, ఏడీఈలు మక్బూల్, రమేష్ బాబులను కలిసి శుభాకంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఉదయ్, దేవేంద్ర, సలీమ్, రవి, అశోక్, వెంకట్రాములు, శ్రీయుక్త, లక్ష్మీ, వెంకటేష్, చెన్నయ్య, యుగేంధర్‌రెడ్డి ఉన్నారు.

టీబీ మందుల వాడకంపై అవగాహన



రాజోళి: టీబీ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలని టీబీ సూపర్‌వైజర్ జయప్రకాష్ అన్నారు. మండలంలోని తుమ్మిళ్ల గ్రామంలో టీబీ వ్యాధిపై వైద్య సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెండు వారాలుకు పైగా దగ్గు, జ్వరం తదితర లక్షణాలు ఉన్నట్‌లైతే వెంటనే వైద్యులను సంప్రదించి గల్ల పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ అయితే వైద్యులు ఇచ్చే మందులను ఎలా వాడాలో ఆయన పేర్కొన్నారు. పౌష్టికాహారం తీసుకుంటూ, క్రమం తప్పకుండా మందులు వాడుతూ వైద్యుల సలహాలు పాటిస్తే వ్యాధిని తరిమికొట్టవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ చైర్మన్‌కు ఘన నివాళి



గద్వాల క్రైం: గద్వాల మున్సిపల్ మాజీ చైర్మన్ అక్కల సాయిబాబ 65వ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని అన్నదాన కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులు సాయి నందిని, నందన్‌కుమార్, రమాదేవిలు రోగులు, ఆస్పత్రి సిబ్బంది, ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా వారి జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా గద్వాల ప్రజలకు చిరస్థాయి గుర్తుండేల సేవలు అందించనున్నారు. అనంతరం రోగులకు పాలు, పండ్లు అందజేశారు.

పశుగ్రాసం దగ్ధం

మల్దకల్: మండలంలోని చెర్లగార్లపాడులో మంగళవారం రైతు గోకారన్నకు చెందిన పశుగ్రాసం అగ్నికి ఆహుతి అయ్యింది. రైతు తన వ్యవసాయ పొలంలో నిల్వ చేసుకున్న వేరుశనపొట్టు వామును గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టడడంతో పూర్తిగా కాలిబూడిదైనట్లు రైతు తెలిపారు. దీని విలువ సుమారు రూ.30 వేలకు పైగా ఉన్నట్లు బాధిత రైతు తెలిపారు.

కులవృత్తులు కనుమరుగు



అమ్ముడుపోని కుండలు

- ప్లాస్టిక్ రాకతో ఆదరణ తగ్గిన కుండలు
- వస్తులతో జీవిస్తున్న చేతి వృత్తిదారులు
- పట్టించుకోని పాలకులు



వ్యవసాయ పనిముట్లు తయారు చేస్తున్న వడ్రంగిలు

కేటీదొడ్డి: పల్లెల్లో పట్టణల్లో యంత్రాలతో తయారు చేసిన వస్తువులు మార్కెట్‌లోకి రావడంతో కులవృత్తులు రోజురోజుకు కరుమరుగవుతున్నాయి. కుల వృత్తులు నమ్ముకున్న వృత్తిదారులు జీవనం లేక ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. కొనేవారు లేక ఉపాధి కరువై పస్తులతో జీవిస్తున్న పరిస్థితి వృత్తిదారులకు ఏర్పడింది.

ఒకప్పుడు కులవృత్తులు గ్రామీణ ప్రాంతాల్లో జోరుగా సాగేవి. చాకలి, మంగలి, కుమ్మరి, కమ్మరి, రజక వంటి కుల వృత్తులు పల్లెల్లో ఎక్కువగా కనిపించేవి. యంత్రాల రాక ముందు వృత్తిని నమ్ముకుని కుటుంబ సభ్యులతో జీవించేవారు. నేడు యంత్రాల రాకతో వృత్తిదారుల పొట్టకొట్టినట్టైంది. కుమ్మరులు మట్టితో చేసిన కుండలను పల్లెల్లో సంతల్లో, పట్టణ ప్రాంతాలలో ఎద్దుల బండ్లతో తీసుకెళ్లి అమ్మేవారు. రైతులకు కుండలిచ్చి ధాన్యం తీసుకునే వారు. వారికి రెండు పూటల భోజనం కూడా పెట్టేవారు. యంత్రాలతో కూడిన ఫ్రీజులు, ప్లాస్టిక్ బిందెలు సర్వలతో పాటు సామాన్యుడు వాడే వస్తువులు మార్కెట్‌లోకి రావడంతో కుమ్మరి వృత్తి పూర్తిగా కరుమరుగైంది. వృత్తి నమ్ముకున్న వారు జీవనం గడువక పట్టణాలకు వలస పోయారు. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని వృత్తి దారులు కోరుతున్నారు.

తయారు చేసిన పనిముట్లు కొనడం లేదు



మా తాత ముత్తాతల నుంచి కమ్మరి పని చేస్తూ జీవిస్తున్నాం. గ్రామాల్లో ఒక్కొక్కక రైతుకు వ్యవసాయానికి సంబంధించిన పనిముట్లు తయారు చేసి ఇస్తే రెండు లేదా మూడు కుండల ధాన్యం ఇచ్చేవారు. దీంతో సంవత్సరమంతా కుటుంబంతో జీవించేది. 20 ఏళ్ల నుంచి యంత్రాలతో తయారు చేసిన పనిముట్లు మార్కెట్లోకి వచ్చి మా వృత్తిని దెబ్బతీశాయి. మేము తయారు చేసిన పనిముట్లు ప్రజలు కొనడం లేదు. బతకడం కష్టంగా మారింది. వృత్తిదారులు పల్లెలు వదిలి పట్టణాలకు వలస పోతున్నారు.

– నర్సప్ప, కమ్మరి వృత్తిదారుడు, కేటీదొడ్డి

కూలీకి పోతున్నాం..

ప్రతి ఇల్లు మట్టితో మేము తయారు చేసే కుండలను తీసుకునే వారు. ఏ పనికైనా కుండలనే ప్రజలు వాడుకునేవారు. ఇప్పుడు వాటిని తీసుకునే వారు లేరు. దీంతో వృత్తిని నమ్ముకున్న కుమ్మరి వారు వృత్తిని వదిలేసి కూలీ పనులకు పోతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం వృత్తిదారులను ఆదుకోవాలి.

– మహదేవ్, కుమ్మరి వృత్తిదారుడు, కేటీదొడ్డి

ప్రజా పాలనకు దరఖాస్తుల వెల్లువ



కొంకలలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విజయుడు, ప్రత్యేకాధికారి ముషాహిదాబేగం

శాంతినగర్: ప్రజాపాలన దరఖాస్తులను ఎమ్మెల్యే విజయుడు పరిశీలించారు. వడ్డేపల్లి మండలంలోని కొంకల, తనగల గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ నిర్వహించారు. కొంకల గ్రామంలో దరఖాస్తులను ఎమ్మెల్యే పరిశీలించారు. తనగల గ్రామంలో 920 దరఖాస్తులు, కొంకలలో 960 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ రవీంద్ర తెలిపారు.

వడ్డేపల్లి మున్సిపాలిటీలో..

వడ్డేపల్లి మున్సిపాలిటీలోని 7,8 వార్డుల్లో ప్రజాపాలన చేపట్టారు. ఆరు వార్డుల్లో దరఖాస్తు చేసుకోని వారికి అవకాశం ఇవ్వడంతో మొత్తం 583 దరఖాస్తులు వచ్చినట్లు కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు.

మానవపాడు: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విజేయుడు అన్నారు. మండలంలోని బోరవెల్లి, జల్లాపురం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు బోరవెల్లి శేషిరెడ్డి, హరితచంద్రారెడ్డి, కర్ణసింహారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలకు సంబంధించి ఆయా గ్రామాలలోని ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని మండల కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ సిరాజ్ అహ్మద్ సూచించారు.

అలంపూర్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికే ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, కమిషనర్ గోల్కొండ నర్సయ్య అన్నారు. అలంపూర్ మున్సిపాలిటిలోని 3,4వ వార్డుల్లో ప్రజా పాలన దరఖాస్తులను స్వీకరించారు. 3వ వార్డులో 291, ఇతరములు 40, 4వ వార్డులో 355, ఇతరములు 29 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

సమగ్ర వివరాలు పొందుపర్చండి

అయిజ: రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు కోసం అధికారులు స్వీకరిస్తున్న దరఖాస్తుల ఫారంలో సమగ్ర వివరాలు పొందుపర్చాలని మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు తెలిపారు. మున్సిపాలిటీలోని 9వ వార్డులో చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని వేణిసోంపురంలో 197, కేశవరంలో 502, తూంకుంటలో 543, బింగుదొడ్డి 672దరఖాస్తులు వచ్చాయి. మున్సిపాలిటీలోని 4, 9, 14 వార్డులలో 1184 దరఖాస్తులు వచ్చాయి. మండలంలో తహసీల్దార్ షాహిదాబేగం, ఎంపీడీఓ సాయిప్రకాష్, అయిజ మునిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ దరఖాస్తుల స్వీకరణ పరిశీలించారు.

రాజోళి: ప్రజాపాలనలో భాగంగా మండలంలోని పచ్చర్ల గ్రామంలో 752, నసనూరు లో 331 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ తెలిపారు.

అలంపూర్ రూరల్: మండలంలో మంగళవారం జరిగిన ప్రజాపాలనకు 1340 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ మంజుల, ఎంపీఓ చంద్రకళ తెలిపారు. బీమవరంలో 715, బుక్కాపురం 625 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

కేటీదొడ్డి: మండలంలోని కుచినెర్ల, వెంకటాపురం, ఈర్లబండ గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తులు స్వీరరించినట్లు తహసీల్దార్ సరితారాణి తెలిపారు. కుచినెర్ల, వెంకటాపురం, ఈర్లబండ మూడు గ్రామాల్లో 1189 దరఖాస్తులు పంపిణీ చేయగా, లబ్ధిదారులు 1111 దరఖాస్తులు అధికారులకు ఇచ్చినట్లు పేర్కొన్నారు. జడ్పీటీసీ రాజశేఖర్, వైస్ఎంపీపీ రామకృష్ణనాయుడు దరఖాస్తులు స్వీకరించారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాల్లో ప్రజాపాలన ప్రశాంతంగా ముగిసింది. సాతర్లలో 343, వావిలాలలో 365, ఎర్రవల్లి మండలంలోని కోదండాపురంలో 654, షేకుపల్లిలో 515 అభయ హస్తం దరఖాస్తులు వచ్చాయి. కోదండాపురంలో ఆర్డీఓ చంద్రకళ ప్రజాపాలన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, నందిని, ఎంపీడీఓ రాఘవ, ఎంపీఓ భాస్కర్, ఆయా గ్రామాల కార్యదర్శులు ఉన్నారు.

గట్టు: మండలంలోని గొర్లఖాన్‌దొడ్డి, గంగిమాన్‌దొడ్డి, యల్లందొడ్డి, తుమ్మలపల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించారు. నాలుగు గ్రామాల్లో మొత్తం 1746 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఉండవెల్లి: మండలంలోని ప్రాగటూరు, ఏ.బూడిదపాడులో ప్రజాపాలన దరఖాస్తులు స్వీరకరించారు. ప్రాగటూరులో తహసీల్దార్ వెంకట్రావ్ 378, ఏ.బూడిదపాడులో 442 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.



అలంపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ, కమిషనర్ నర్సయ్య



అయిజలో..



గొర్లఖాన్‌దొడ్డి మాట్లాడుతున్న సుబ్రమణ్యం



పచ్చర్లలో ప్రజా పాలన దరఖాస్తుల కార్యక్రమం



శాంతినగర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న కౌన్సిలర్ అజయ్‌కుమార్, కమిషనర్ లక్ష్మారెడ్డి



బోరవెల్లిలో దరఖాస్తులు అందిస్తున్న లబ్ధిదారులు

క్యాలెండర్ ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్



యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్

గద్వాల: యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్ ఆవిష్కరించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అక్షరాస్యతలో జిల్లాను అగ్రగామిగా నిలపాలన్నారు. విద్యా అభివృద్ధిలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నూతన సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలకు మంచి చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంకితభావంతో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, నాయకులు చంద్రకాంత్, రమణ, రాజశేఖర్, హుస్సేన్, సుదర్శన్, చిరంజీవినాయుడు, ప్రశాంత్‌బాబు, కరుణాకర్, మహేష్, బీచుపల్లి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న ఆధ్యాత్మిక గురువు

గట్టు: కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూనే ఆధ్యాత్మిక జ్ఞానం పొందాలని వక్తలు తెలిపారు. మాచర్లలో ఆచల గురు మందిర 24వ వార్షిక పాదుక పూజ సందర్భంగా సోమవారం రాత్రి వేదాంత వైజ్ఞానిక మహాసభ నిర్వహించారు. ఆధ్యాత్మిక గురువులు నిర్గుణానంద దామోదరాచార్యులు, విమలానంద వెంకటదాసులు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. వివిధ ప్రాంతాలకు చెందిన ఆధ్యాత్మిక గురువులు వేదాంత వైజ్ఞానిక సభకు హాజరై ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. సృష్టిలో మానవ జన్మశ్రేష్టమైనదని, జన్మ రహస్యాలు తెలుసుకుని, మానవ జన్మ ఎత్తినందుకు మన వంతు ఇతరులకు సహాయం చేస్తూనే, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు నిర్మలాంభ, మల్లికార్జున్ దంపతులు, వివిధ ప్రాంతాలకు చెందిన ఆధ్యాత్మిక గురువులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణపై అవగాహన



ఇందువాసిలో అవగాహన కల్పిస్తున్న చైల్డ్ లైన్ వారు

గట్టు: మండలంలోని ఇందువాసి ఉన్నత పాఠశాలలో బాలల హక్కులపై, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ లక్ష్మీదేవి, చైల్డ్ లైన్ సూపర్ వైజర్ దస్తగిరిలు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. 18 ఏళ్ల నిండే దాకా అమ్మాయిలకు వివాహం చేయరాదని, బాల్య వివాహాల వల్ల అనేక అనర్థాలు చోటు చేసుకుంటాయని తెలిపారు. 1098, 181, 100ల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు నిరంతర పోరాటం



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఐద్వా సభ్యురాలు

గద్వాల అర్బన్: మహిళల హక్కులను సాధించేందుకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నిరంతరం పోరాటం చేస్తోందని ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి నర్మద అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఐద్వా సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఐద్వా సంఘం సభ్యులు రేవతి, పవిత్ర, స్రవంతి, మౌనిక ఉన్నారు.

నీట్, జేఈఈలలో ర్యాంకులు సాధించాలి



స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్

గట్టు: గురుకుల కాలేజీ విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని నీట్, జేఈఈ. మెయిన్స్‌లలో మంచి ర్యాంకులు సాధించి బంగారు భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని గురుకుల ప్రిన్సిపాల్ వాణి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థులకు నీట్, జేఈఈ మెయిన్ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ఉపయోగ పడే స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. గురుకుల సొసైటీ వారు ప్రతి విద్యార్థి రూ.20 వేల విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. గురుకుల కాలేజీని సీఈఓ (సెంటర్ ఫర్ ఎక్సలెన్స్) కాలేజీగా ఏర్పాటు చేసి, ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థినీలను నీట్, జేఈఈ మెయిన్స్‌లకు సిద్ధం చేస్తున్నారు. స్టడీ మెటీరియల్‌ను విద్యార్థినీలు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ సందర్భంగా గురుకులాల కార్యదర్శి నవీన్‌నికోలాకు ప్రిన్సిపాల్, విద్యార్థినీలు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గీతాదేవి, గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు చట్టం చేయాలి

ధరూరు: హమాలీ కార్మికులకు, అసంఘటిత రంగ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయుడు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రేవులపల్లిలో నూతనంగా ఆంజనేయస్వామి జూరాల హమాలీ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రవి, సహాయ కార్యదర్శి కాశీం, తదితరులు ఉన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



అయిజ: మండల కేంద్రంలో మంగళవారం తిక్క వీరేశ్వర స్వామి ఆలయ మైదానంలో అయిజ ప్రీమియర్ లీగ్ క్రికెట్‌కు సంబంధించి టీఎఫ్ఐ టీంకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మధుకుమార్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీం సభ్యులు శివ, నాగరాజు, వెంకటేష్, హరి కృష్ణ, చిన్న, మహేష్, రాజు, మౌల, ఉదయ్, రాము, అక్షయ్, దేవా, అజయ్, దినకర్, రమేష్, వెంకటేష్, వీరేష్, చంటి, మహేందర్, హరీష్ పాల్గొన్నారు.

ముళ్ల పొదల తొలగింపు



అయిజ: మున్సిపాలిటీలోని 3వ వార్డులో ఎస్సీ కాలనీకి చెందిన శ్మశాన వాటికలో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను యంత్రాలతో తొలగించే కార్యక్రమాన్ని మంగళవారం మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్, ఏఈ గోపాల్, మేనేజర్ రాజేష్ కుమార్ చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ మాల నరసింహులు కార్యక్రమాన్ని పరిశీలించారు. అన్ని శ్మశాన వాటికల్లో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమం చేపడుతామని తెలిపారు. శ్మశాన వాటికల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

వీపనగండ్ల: అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బాలామృతాన్ని గ్రామంలోని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నర్సింహారెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని 4వ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు బాలామృతం అందజేశారు.

చదువుతోనే బంగారు భవిష్యత్

ఆత్మకూర్: బడి మధ్యలో మానేసిన పిల్లలను పనులకు కాకుండా బడులకు పంపాలని ఎంఈఓ భాస్కర్‌సింగ్ కోరారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో బడిబయట పిల్లల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పిస్తే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతో పాటు ఉచిత యూనిఫాం, మధ్యాహ్నం భోజనం, పుస్తకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈసందర్భంగా సీఆర్పీ సౌమ్యరాణి ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరించారు. చదువు ప్రాముఖ్యతను వివరిస్తు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

కోళ్ల పందెం స్థావరంపై పోలీసుల దాడి

గట్టు: మండలంలోని ఆరగిద్ద, తప్పెట్లమొర్సు గ్రామాల మధ్యలో గుట్టుగా కోళ్ల పందెం ఆడుతున్న స్థావరంపై మంగళవారం పోలీసులు దాడి చేసి కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ దేవయ్య కథనం మేరకు.. ఆరగిద్ద, తప్పెట్లమొర్సు గ్రామాల మధ్యలో ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు కొందరు గుట్టుగా కోళ్ల పందెం ఆడుతున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు దాడి చేశారు. కొందరు పందెం ఆటగాళ్లు పోలీసులకు చిక్కకుండా అక్కడి నుంచి తప్పించుకున్నారు. అక్కడున్న ఐదు కోళ్లను స్వాధీనం చేసుకుని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ దేవయ్య తెలిపారు.

ఇంటింటికి అయోధ్య అక్షతలు



ఉండవెల్లిలో రామమందిర అక్షంతలను ఇంటింటా పంపిణీలో పాల్గొన్న భక్తులు

ఉండవెల్లి: మండల కేంద్రంలోని రామ మందిర అక్షతలను భక్తులు ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ఊరేగింపు తీసుకెళ్లి ఇంటింటికి పంపిణీ చేశారు. మంగళవారం 14 గ్రూపులుగా విడిపోయి ఇంటింటికి అక్షతలు అందజేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

శ్రీరాముడి అక్షతలు ఊరేగింపు

అయిజ: అయోధ్యలో శ్రీ రాముడి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా అక్షతలు పంపిణీ కార్యక్రమం వెంకటాపురంలో నిర్వహించారు. అక్షతలను ఆంజనేయుడి స్వామి ఆలయం వరకు ఊరేగించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి అక్షతలు పంపిణీ చేశారు.



వెంకటాపురంలో ఊరేగింపులో పాల్గొన్న భక్తులు